ChimataMusic.com

# రాగమో అనురాగమో.. గీతమో సంగీతమో..

**చిత్రం:** నాలుగుస్థంబాలాట (1982)

**పాడినవారు:** S P బాలు, S జానకి

**గీత రచయిత:** వేటూరి

**సంగీతం:** రాజన్-నాగేంద్ర

---

**పల్లవి:**

హే హే హే హే హే హే

లలలలా.. హే హే

రాగమో అనురాగమో.. గీతమో సంగీతమో

నా గుండెలో.. ఓ కోయిలా..

పూదండలో.. సన్నాయిలా!!

వలచీ పిలిచే.. మత్తుగా కొత్తగా

లవ్ మీ.. లవ్ మీ..

రాగమో అనురాగమో.. గీతమో సంగీతమో

నా గుండెలో.. ఓ కోయిలా..

పూదండలో.. సన్నాయిలా!!

**చరణం 1:**

సూరీడు చల్లారు నీ చూపు.. చలిగాలిలా వీచే నా వైపు..

పరుగెత్తే పరువంలోన.. పడగెత్తే ప్రణయం లాగా..

సాగిపోవాలి జతగా!!

నీ కంటిలో వున్న చలిమంట.. చలిగంట కొట్టింది నా కంట

పయనించే జవనం లోన.. పలికే ఋతుపవనం లాగా..

జల్లురావాలి వడిగా!!

ఈ వడిలో, ఒరవడిలో ముడివడిపోవాలి..

కాలమెంత దూరమో కలిసి చూడగా!!

రాగమో అనురాగమో.. గీతమో సంగీతమో

నా గుండెలో.. ఓ కోయిలా..

పూదండలో.. సన్నాయిలా!!

## చరణం 2:

సందెల్లో మందార బొట్టుంది.. అందాల ముద్దిచ్చి అంటింది

సెలయేటి అలజడిలోన.. చెలరేగే అల్లరిలాగ..

ఊగిపోవాలి కలిసి!!

సిగ్గుల్లో చిగురంత ఎరుపుంది.. వద్దుల్లో వరసైన వలపుంది

నాజూకు నడకల్లోన.. నలిగేటి మొలకల్లాగా..

ఆవిరవ్వాలి అలిసి!!

ఆవిరిలో నా విరులే విరవిర లాడాలీ..

కౌగిలింత ఇల్లుగా కలిసి చేరగా!!

రాగమో అనురాగమో.. గీతమో సంగీతమో

ఆహాహా.. నా గుండెలో.. ఓ కోయిలా..

పూదండలో.. సన్నాయిలా!!

**వలచీ పిలిచే.. మత్తుగా కొత్తగా**

**లవ్ మీ.. లవ్ మీ..**

**లా ల లా.. ల లా ల లా**

**హే హె హే.. లా ల ల లా!!**